# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శుక్రవారం 05 09 2025

సంపుటి 1 సంచిక 127

పేజీలు : 02

UDYAM / TS-09-0148996


## చరిత్రలో ఈ రోజు





1888: భారతదేశపు రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జననం (చిత్రంలో)

1915: భారతదేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం.

1803: తెలుగు క్రైస్తవ పదకవితా పితామహుడు పురుషోత్తమ చౌదరి జననం.(మ.1890)

1922: పత్రికా రచయిత, కవి రెంటాల గోపాలకృష్ణ జననం (మ.1995).

1926: తెలుగు రచయిత జానమద్ది హనుమచ్ఛాస్త్రి జననం (మ.2014).

1955: తెలంగాణకు చెందిన విద్యావేత్త, ఆచార్యులు కోదండరాం జననం.

1986: భారతీయ వృక్ష శాస్త్రవేత్త గణపతి తనికైమోని మరణం.(జ.1938)

1997: నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ తెరెసా మరణం (జ.1910).

2010: భారతీయ శాస్త్ర పరిశోధకుడు హోమీ సేత్నా మరణం (జ.1923).

# కష్టంలో అండగా ఉండేవారే నాయకుడు

### రోడ్లు, పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన సీఎం

### తాడ్వాయి మండలం ఎర్రపహాడ్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**కొడంగల్‌కు ఎంత మేరకు సాయం చేస్తానో కామారెడ్డి జిల్లాకు కూడా అంత సాయం చేస్తా: సీఎం**



**దశ, హైద్రాబాద్ :** భారీ వర్షాలు, వరదల వల్ల నష్టం జరిగిన చోట శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలను తొలగించేందుకు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేస్తామని చెప్పారు. రోడ్లు,పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించినసీఎం స్థానికులతో మాట్లాడారు. కొడంగల్‌కు ఎంత మేరకు సాయం చేస్తానో కామారెడ్డి జిల్లాకు కూడా అంత సాయం చేస్తానని మాటిచ్చారు. వరద నష్టంపై గ్రామాల వారిగా అంచనాలు రూపొందించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. దెబ్బతిన్న రహదారులు,బ్రిడ్జీలు,మైనర్,మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు పంట నష్టానికి సహాయం అందిస్తామన్నారు. ఇటీవలి భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ధనసరి అనసూయ సీతక్క , ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ , సలహాదారు షబ్బీర్ అలీ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు , తోట లక్ష్మీ కాంతారావు , కాటిపల్లి వెంకట రమణారెడ్డి ల తో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. "వరదల వల్ల ఆస్తినష్టం,ప్రాణ నష్టం జరగకుండా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారు ప్రజలకు అండగా నిలిచారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నిజమైన నాయకుడు.ఎమ్మెల్యే లాగే కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచిస్తున్నా అన్నారు . మొదట తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ చేరుకున్నసీఎం ప్రజాప్రతినిధులతో కలిసి వరదల వల్ల దెబ్బ తిన్న ప్రాంతాలను పరిశీలించారు.వరదల వల్ల లింగంపేటలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి బ్రిడ్జీని పరిశీలించారు. వరదలు వచ్చిన సందర్భంగా ఉత్పన్నమైన పరిస్థితులపై అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

కామారెడ్డి చేరుకునే సమయంలో సీఎం హెలికాప్టర్ ద్వారా జిల్లాలో నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా వీక్షించారు.

# కొత్త జీఎస్టీతో పండగే

### ఇక రెండే శ్లాబులు 5శాతం.. 18శాతం




**దశ, ముంబై:** ఊహించినట్టుగానే గేమ్‌ఛేంజర్ లాంటి నిర్ణయాలను ప్రకటించింది జీఎస్టీ కౌన్సిల్. రైతులు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగేలా పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకున్న జీఎస్టీ స్లాబ్స్‌ను ఎత్తేసి.. రెండే రెంటిండిని తెరపైకి తీసుకొచ్చింది.

కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లను సెప్టెంబర్ 22నుంచి అమల్లోకి తీసుకురాబోతోంది కేంద్ర ప్రభుత్వం.దేశ ప్రజలకు సూపర్ గుడ్‌న్యూస్ చెప్పింది కేంద్రం.జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన నరేంద్ర మోదీ ప్రభుత్వం.. నిత్యవసర వస్తువులపై కలలో కూడా ఊహించనివిధంగా పన్నులను తగ్గించింది. కొన్నింటిపై అయితే మొత్తం జీఎస్టీనే ఎత్తేసింది. కేవలం రెండే రెండు స్లాబులను ప్రకటించింది. ఒకటి ఐదు శాతం, రెండోది 18శాతం.. అయితే, లగ్జరీ ఐటెమ్స్‌పై 40 పర్సెంటేజ్ విధించింది.33 ప్రాణాధార ఔషధాలు, లైఫ్‌హెల్త్‌టర్మ్ బీమా పాలసీలు, పర్సనల్‌లైఫ్ ఇన్సూరెన్స్‌లపై పూర్తిగా GSTని ఎత్తేసింది కేంద్రం. అలాగే, స్టూడెంట్స్‌కి అవసరమైన మ్యాప్స్, చార్ట్స్, గ్లోబ్స్, పెన్సిల్స్, షార్ప్‌నర్స్, ఎరైజర్స్, నోట్‌బుక్స్‌పై GSTని పూర్తిగా తొలగించింది. గతంలో వీటన్నింటిపై 5నుంచి 12శాతం GST ఉండేది.నిత్యవసరాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్, పాల ఉత్పత్తులు, బేబీ కేర్, ఫర్టిలైజర్స్.. ఇలా అనేక వస్తువులపై ఇప్పటివరకు 12 నుంచి 18శాతమున్న GSTని 5శాతానికి తగ్గించింది. ఇక ఫైనల్‌గా 40 పర్సంటేజ్ స్లాబ్.. ఇందులో దాదాపు విలాసవంతమైన వస్తువులను చేర్చింది. 1200 సీసీ దాటిన పెట్రోల్ కార్లు, 1500 సీసీ దాటిన డీజిల్ కార్లు.. పాన్ మసాలా, సిగరెట్, గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తులు.. కార్బొనేటెడ్ కూల్‌డ్రింక్స్‌పై అత్యధికంగా 40శాతం పన్ను విధించింది.రైతులు, సామాన్యులను దృష్టిలో పెట్టుకుని నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలకు శ్రీకారం చుట్టామని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ జీఎస్టీ సంస్కరణలు..పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందన్నారు. పేదమధ్యతరగతితోపాటు వ్యవసాయ వైద్యరంగాల్లో కొత్త జీఎస్టీ స్లాబ్స్.. గేమ్ ఛేంజర్‌గా మారతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

### ఏం తగ్గుతున్నాయి...

**నిత్యావసరాలు:** పనీర్, బ్రెడ్, వెన్న, నెయ్యి వంటి వాటిపై జీఎస్టీ రేటు 12శాతం నుండి 5శాతానికి తగ్గింది. అల్ట్రా హై టెంపరేచర్ పాలు, చెనా వంటి వాటిపై జీఎస్టీ ఉండదు. ఆహార పదార్థాలు: పాస్తా, నూడుల్స్, కార్న్‌ఫ్లేక్స్, బిస్కెట్లు, కేకులు, స్వీట్లు వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై పన్ను 12% నుండి 5%కి తగ్గించారు. డ్రై ఫ్రూట్స్: బాదం, జీడిపప్పు, పిస్తా, ఖర్జూరం వంటి వాటిపై జీఎస్టీ రేటు 12శాతం నుండి 5శాతానికి తగ్గింది. వైద్యం - ఆరోగ్య సంరక్షణ: 33 రకాల మందులు, ఆరోగ్య పరికరాలు, కళ్లద్దాలు, దృష్టి సంబంధిత పరికరాలపై జీఎస్టీ గణనీయంగా తగ్గించారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయడం ఒక పెద్ద ఉపశమనం. ట్రాక్టర్లు, బట్టలు, బూట్లు, మరియు పాలరాయి వంటి వాటిపై కూడా పన్ను రేట్లు తగ్గించారు. సెల్‌ఫోన్లపై జీఎస్టీని 28శాతం నుంచి 5శాతానికి తగ్గించారు. ఫ్యాన్లు, కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్‌పై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు. సిమెంట్‌పై పన్ను 28శాతం నుండి 18శాతంకి తగ్గించారు. టీవీలు , వాషింగ్ మెషీన్లు,ఏసీలపై గతంలో ఉన్న 28శాతం నుండి 18శాతానకి పన్ను తగ్గించారు. చాలా ఎరువులపై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు.

### ఏవి ఖరీదయ్యాయి?

లగ్జరీ కార్లపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. 350 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ ఉన్న బైక్‌లు, ఇతర లగ్జరీ వస్తువులపై ప్రత్యేక, అధిక స్లాబ్ వర్తిస్తుంది. కార్బొనేటెడ్ కూల్ డ్రింక్స్, జ్యూస్‌లపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. పొగాకు, జర్దా, పాన్ మసాలా, ఫ్లేవర్ ఉన్న ప్యాకేజ్డ్ పానీయాలపై 40శాత పన్ను రేటు విధిపెరగనుంది. ఈ సంస్కరణల ద్వారా ప్రభుత్వం పన్ను వ్యవస్థను సరళీకృతం చేసి, సామాన్యులకు ఉపశమనం కల్పించే ప్రయత్నం చేసింది. ఈ కొత్త మార్పుల వల్ల మార్కెట్‌లో ధరల తగ్గుదల ఉంటుందని భావిస్తున్నారు

# మై హోమ్ భూజా లడ్డు రూ. 51,777,77 లక్షలు




**దశ, హైదరాబాద్:** మాదాపూర్ లోని మై హోమ్ భూజా లో హోరహోరిగా సాగిన గణనాదుడి లడ్డు వేలం పాట రికార్డులను బ్రేక్ చేసింది. గణేష్ రియల్ ఎస్టేట్ అధినేత వేలం పాటలో లడ్డు దక్కించుకున్నారు. ఏకంగా 51,777,77లక్షలకు గణేష్ లడ్డు ను గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ చైర్మన్ గణేష్ సరిత దంపతులు కైవసం చేసుకున్నారు. గత ఏడాది లడ్డు ధర 29లక్షలు పలికింది, అప్పుడు కూడా గణేష్ రియల్ ఎస్టేట్ అధినేత దక్కించుకోవడం విశేషం.

# తెలంగాణ అడ్రస్ ఉండి.. ఏపీ అని ఉన్నా ఓకే

**దశ, హైదరాబాద్:** తెలంగాణలో ఉచిత బస్ ప్రయాణ స్కీమ్ గురించి అధికారులు మరో అప్‌డేట్ ఇచ్చారు. తెలంగాణ అడ్రస్ ఉండి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని ఉన్న ఆధార్ కార్డులు కూడా చెల్లుబాటు అవుతాయని అన్నారు. అంటే ఇప్పుడు ఉన్న ఆంధ్రప్రదేశ్ కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అడ్రెస్‌తో ఉన్న కార్డులను అధికారులు యాక్సెప్ట్ చేస్తారు. ఈ విషయాన్ని గ్రేటర్ ఆర్టీసీ ఈ డి రాజశేఖర్ వెల్లడించారు. హైదరాబాద్ చిరునామాతో ఉన్న ఆధార్ కార్డు ఉండి ఆంధ్రప్రదేశ్ అని ఉన్నప్పటికీ ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు.

# ఏసీబీకి చిక్కిన నల్లగొండ జిల్లా మత్స్యశాఖ అధికారి సుచరిత



**దశ, నల్గొండ :** అవినీతి అధికారులెంత విస్తృత తనిఖీలు చేపట్టి లంచగొండి అధికారులను, ఉద్యోగులను పట్టుకుంటున్నా, అవినీతి ఆగడంలేదు. ప్రభుత్వోద్యోగులు పెద్ద పెద్ద జీతభత్యాలు అందుకుంటున్నా తమ బాధ్యతలు, విధులకు లంచాలకు కక్కుర్తి పడడం ఆగడం లేదు. నల్లగొండ జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సుచరిత గురువారం ఓ కాంట్రాక్టర్ నుండి రూ. 20,000 తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సూర్యాపేట జిల్లాకు చెందిన శ్రీను అనే కాంట్రాక్టర్ అనుమతి కోసం సుచరితను సంప్రదించగా ఆమె శ్రీనును రూ. 70,000 డిమాండ్ చేసింది. దీంతో శ్రీను ఏసీబీ అధికారులకు సమాచారం అందించారు. జిల్లా కలెక్టరేట్ లోని మత్స్యశాఖ కార్యాలయం ఆవరణలో సుచరితకు శ్రీను రూ.20,000 ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీ జగదీశ్ చందర్, సీఐ బి వెంకట్రావు పాల్గొన్నారు.

# మీరు నాకెంత ఇస్తారు...

- హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోయినా అన్నింటికి ఫైన్ పే చేస్తున్నా..
- రోడ్లే సరిగ్గా లేవు మరి తనకు ఎంత ఫైన్ కడుతారంటూ ...
- రహదారి పై గుంతల వద్ద కూర్చొని అధికారులపై ప్రశ్నల వర్షం ..



**దశ, కరీంనగర్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తయినప్పటికీ.. పలు చోట్ల ప్రధాన రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. కరీంనగర్ - జగిత్యాల ప్రధాన రహదారి కొంచెం వర్షం పడితే చాలు అధ్వాన్నంగా తయారువుతోంది. చాలా రోజుల నుంచి వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించినా సమస్యకు పరిష్కారం మాత్రం దొరకలేదు. తాజాగా ఓ వ్యక్తి రోడ్డు పై కూర్చొని వినూత్నంగా నిరసన తెలిపాడు. సామాజిక ఉద్యమకారుడు కోట శ్యామ్ కుమార్ తాను రోడ్డుపై ప్రయాణించేటపుడు హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించకపోయినా అన్నింటికి ఫైన్ పే చేస్తున్నానని ఫ్లకార్డు పట్టుకుని నిరసన తెలిపాడు. రోడ్లే సరిగ్గా లేవు మరి తనకు ఎంత ఫైన్ కడుతారంటూ కరీంనగర్ - జగిత్యాల ప్రధాన రహదారి పై గుంతల వద్ద కూర్చొని అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించాడు.. కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన కొట శ్యామ్ కుమార్ తరుచూ సామాజిక సమస్యలపై వినూత్నమైన నిరసనలు తెలుపుతుంటారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: మున్సిపల్ కమిషనర్



**దశ, పెద్ద అంబర్ పేట :** పరిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ ఎస్ .రవీందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధి పెద్ద అంబర్‌పేట్ నుంచి కుంట్లూరు వెళ్లే రహదారి వెంటనే ఉండే పిచ్చి మొక్కలు తొలగించారు. అదే విధంగా వనమహోత్సవంలో భాగంగా కుంట్లూరు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటారు. అదే విధంగా కుంట్లూరు పట్టణ మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఏర్పాటు చేసిన ఆహార, వస్తు, ఉత్పతులను స్టాల్స్ జాయింట్ డైరెక్టర్ నారాయణరావుతో కలిసి మున్సిపల్ కమిషనర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..
02
శుక్రవారం
5-9-2025
WWW.DASHANEWS.COM




# ఉత్తమ అధ్యాపకులకు అవార్డులు ప్రకటన

**దశ, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, అనుబంధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విశేష సేవలు అందించిన 60 మంది అధ్యాపకులకు అవార్డులు ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నలుగురు, కాకతీయ, శాతవాహన, పాలమూరు, మహాత్మా గాంధీ, వీరనారి చాకలిఐలమ్మ మహిళా, డా. బి.ఆర్. అంబేడ్కర్ విశ్వవిద్యాలయాల నుంచి ఒక్కొక్క అధ్యాపకుడిని అవార్డులకు ఎంపిక చేసింది. ఈ అవార్డుల జాబితాను ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా విడుదల చేశారు. ఇది అధ్యాపక సంఘానికి ప్రోత్సాహకరంగా నిలుస్తుంది. పాఠశాల విద్యాశాఖకు సంబంధించి 49 మంది ఉత్తమ ఉపాధ్యాయులను కూడా ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరిలో 10 మంది జీహెచ్ఎం/ప్రిన్సిపాల్స్, 21 మంది స్కూల్ అసిస్టెంట్లు, పీడీలు, ఎల్ఎఫ్ఎల్లు, 12 మంది ఎస్జీటీ, పీఈటీ, లాంగ్వేజ్ పండిట్లు, టీజీటీలు ఉన్నారు. అలాగే ఎయిడెడ్ స్కూల్ టీచర్లు ముగ్గురు, మోడల్ స్కూల్ టీచర్లు ఇద్దరు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నుంచి ఒకరు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

## టీచర్స్ డే స్పెషల్

ఉపాధ్యాయ దినోత్సవం నాడు
ఊరూర పండుగ చేయాలి
ఊరేగింపులు జరపాలి
ఉత్తమ సేవలను కొనియాడాలి

ఉద్యోగంలో చేరిన మొదలు
ఉన్నత ఆశయాలతో
ఉన్న పల్లెను, ప్రదేశాన్ని వదిలి
ఉద్యమముగాబయలుదేరుతారు

పాఠశాలలో చేరి మాతృ భాషలో
పిల్లలకు పాఠాలు భోదిస్తారు,
ఇతర భాషలను
నేరుపుతు,ప్రపంచాన్ని,
ప్రకృతి గొప్పతనాన్ని పరిచయం
చేస్తారు

శాస్త్ర,సామాజిక, ఆర్థిక అంశాలను
కుటుంబ బంధాలను
మానవ సంబంధాలను
శాస్త్రీయంగా విశ్లేషణ చేస్తారు

యువత భవిష్యత్ గురించి
ఉపాధి అవకాశాలను
బ్రతుకు ముఖ చిత్రాన్ని
ఆవిష్కరింపచేస్తారు

క్రమశిక్షణ, గౌరవం నేర్పుతు
అసమానతలు, వెనుకబాటు
అంటరానితనం, దేశాల చరిత్రను
తెలిపి
సన్మార్గములో
నడుపుతు,భవిష్యత్
దిక్సూచి అవుతారు

ఉపాధ్యాయుల శిక్షణలో
ఉన్నత పదవులకు ఎదిగినవారు
రాజ్యాలను ఏలినవారు
ఆధ్యాత్మిక చింతన
చేసేవారున్నారు


ఉపాధ్యాయుల ఉత్తమ
సేవలను మరవద్దు
ప్రతి ఎట ఉపాధ్యాయ
దినోత్సవం
జరుపుటకు మానొద్దు.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# 30 వ వార్డులో అన్నదాన కార్యక్రమం



**దశ సూర్యాపేట ప్రతినిధి :** ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం వేడుకలను జరుపుకోవాలని 30 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వాలి సాయికిరణ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని శ్రీ శ్రీ నగర్ సూర్య యూత్ కమిటీ వారి గణేష్ నవరాత్రి ఉత్సవాల 29వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి మల్లూర్ గౌడ్, విగ్రహదాత హజారి సురేష్, కమిటీ సభ్యులు పాలకుర్తి వెంకట్ గౌడ్, ముక్కిడి మధు, ముక్కిడి బాలు, హజారి ప్రదీప్, మరిపెద్ది శేఖర్, ఎలమంచిలి గౌతమ్, ముక్కిడి ఉపేందర్, అజయ్, శ్రీను, బొమ్మగాని శ్రీనివాస్, మద్ది ఉపేందర్ రెడ్డి, బండారు వెంకన్న, హర్ష, కౌశిక్, వెంకటరమణ, ఉమాదేవి, దుర్గ, స్వాతి, రజిని, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అనంతర గ్రామంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య వినాయకుడి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయన సన్మానించారు - (**దశ, తిరుమలగిరి**)

## డీజేలకు అనుమతి లేదు

❖ మోతే ఎస్సై అజయ్ కుమార్



**దశ, మోతె :** వినాయక నిమజ్జన కార్యక్రమాలలో డీజేలకు అనుమతి లేదని మోతె ఎస్సై అజయ్ కుమార్ స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించి అతి పెద్ద శబ్దాలు మరియు డీజే లు నిర్వహిస్తే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. మోతె మండల ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ సాంప్రదాయబద్ధంగా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు.

# ప్రాథమిక స్థాయిలో బోధించడం సులభతరం అవుతుంది

❖ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్




**దశ సూర్యాపేట ప్రతినిధి :** బోధనాభ్యసన మేళా ద్వారా ప్రాథమిక స్థాయిలో బోదించడం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో గల రాయినిగూడెం వద్ద వికాస్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ లో 1 నుండి 5 తరగతుల వరకు ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా స్థాయి బోధనాభ్యసన ప్రదర్శన ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇలాంటి ప్రదర్శన ఏర్పాటు చేయడం చాలా సంతోషకర విషయమని అన్నారు. ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన 213 స్టాల్స్ ను సందర్శించి ప్రతి స్టాల్ లో ప్రదర్శించిన బోధన పరికరాల ను గురించి కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకొని, సంబంధించిన ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించి ఇవి తరగతి గదిలో విద్యార్థులకు అందుబాటులో ఉంచి అభ్యాసన ఫలితాలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ అభినందించి ప్రోత్సాహించారు. ఈ అభ్యాసన ప్రదర్శనలో 8 ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో పోటీలు పంపడం జరుగుతుందని తెలిపారు. డి ఈ వో అశోక్, కోఆర్డినేటర్ జనార్ధన్, ఎంఈఓ లు సక్రు నాయక్, రవి, లింగయ్య, షరీఫ్, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఐఐటీల్లో 2026/27 గాను గేట్ టెస్ట్కు నోటిఫికేషన్

**దశ, ఎడ్యుకేషన్:** దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఐఐటీల్లో 2026/27 సంవత్సరానికి గాను ఎంటెక్, పీహెచ్డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే గేట్ టెస్ట్కు ఇప్పటికే నోటిఫికేషన్ రిలీజైంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) గువాహటి గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (GATE 2026) షెడ్యూల్ను విడుదల చేసింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. గేట్ 2026 కోసం అభ్యర్థులు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ సెప్టెంబర్ 28, 2025. ఆసక్తిగల అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ gate2026.iitg.ac.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

గేట్ 2026 కి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ సెప్టెంబర్ 28, 2025. అయినప్పటికీ, అభ్యర్థులు లేట్ ఫీజు చెల్లించి అప్లై చేసుకునే సదుపాయం ఉంది. వీరికి అక్టోబర్ 9, 2025 వరకు విండో ఓపెన్లో ఉంటుంది. ఆలోగా దరఖాస్తు చేసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీలు**

దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 28, 2025
దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబర్ 9, 2025 (ఆలస్య రుసుముతో)
పరీక్ష తేదీలు: 2026 ఫిబ్రవరి 7, 8, 14, 15

**గేట్ పరీక్ష నిర్వహణ వివరాలు**

గేట్ 2026 పరీక్ష ఫిబ్రవరి 7, 8, 14,15 తేదీల్లో జరుగుతుందని IIT గువాహటి తెలిపింది. ఈ పరీక్ష రెండు సెషన్లలో నిర్వహిస్తారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం సెషన్లో 2:30 నుండి 5:30 వరకు. అడ్మిట్ కార్డులు జనవరి 2, 2026 నుండి డౌన్లోడ్ చేసుకునేందుకు వీలుంటుంది. అలాగే, స్కోర్ కార్డులను అభ్యర్థులు మార్చి 27 నుండి మే 31, 2026 వరకు డౌన్లోడ్ చేసుకోవచ్చు.

**పరీక్షలో కొత్త పేపర్**

ఈసారి గేట్ 2026లో ఇంజనీరింగ్ సైన్స్ (XE) కింద ఎనర్జీ సైన్స్ అనే కొత్త పేపర్ ప్రవేశపెట్టారు. కానీ, మొత్తం పరీక్షా పేపర్ల సంఖ్య 30గానే ఉంటుంది.

**ఫీజు వివరాలు**

మహిళా అభ్యర్థులు SC, ST, దివ్యాంగ కేటగిరీలకు సాధారణ ఫీజు రూ. 1,000. ఆలస్య రుసుముతో రూ. 1,500. మిగతా అభ్యర్థులందరికీ ఫీజు రూ. 2,000 (సాధారణ వ్యవధి), రూ. 2,500 (ఆలస్య రుసుముతో కలిపి)

**ఎలా దరఖాస్తు చేయాలి?**

ముందుగా అధికారిక వెబ్సైట్ gate2026.iitg.ac.in ఓపెన్ చేయండి.
పేరు, ఇమెయిల్ ఐడి, మొబైల్ నంబర్ను ఎంటర్ చేయాలి.
లాగిన్ ఐడి, పాస్వర్డ్ వస్తాయి.
రిజిస్ట్రేషన్ తర్వాత లాగిన్ అయి దరఖాస్తు ఫారం ఓపెన్ చేయాలి.
వ్యక్తిగత వివరాలు (పేరు, పుట్టిన తేదీ, చిరునామా), విద్యార్హత, పరీక్షా కేంద్రం మొదలైనవి ఎంపిక చేసుకోవాలి.
పాస్పోర్ట్ సైజు ఫోటో, సంతకం, అవసరమైన సర్టిఫికెట్లను (కేటగిరీ సర్టిఫికెట్, వైకల్య ధృవీకరణ పత్రం మొదలైనవి) అప్లోడ్ చేయాలి.
దరఖాస్తు ఫీజు ఆన్లైన్ మోడ్ ద్వారా పే చేయండి. (డెబిట్ కార్డ్/క్రెడిట్ కార్డ్/నెట్ బ్యాంకింగ్/UPI).
ఓసారి చెక్ చేసుకుని ఫారం సబ్మిట్ చేయండి.

# చెరువు వద్ద గణపతి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సిపి



**దశ, ఎల్ బి నగర్ :** సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సరూర్నగర్ కట్టను రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ సందర్శించి చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సిపి మాట్లాడుతూ.. వినాయక నిమర్జనం ఇప్పటివరకు 3వేలు గణనాధులు నిమజ్జనం కాగా, ఇంకా 20 వేల విగ్రహాల వరకు రాచకొండ పరిధిలోని పలు చెరువులు కుంటలలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని సుధీర్ బాబు తెలిపారు అలాగే ఇక్కడ ఎలాంటి ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ ఆటంకం కలగకుండా అధికారులు, పోలీసులు షీ టీమ్స్ మరియు ఎస్ఓటీ టీం మరియు మెడికల్ ట్రీట్మెంట్ టీమ్స్ కూడా సిద్ధంగా ఉంచామని సుధీర్ బాబు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సైతం పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 12 వేల మంది పోలీసు అధికారులతో ఈ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులతో కలిసి సరూర్ నగర్ చెవులో ఉన్న బోటులో ఎక్కి అక్కడి వాతావరణాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. సిపి గారి వెంట డిసిపిలు, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు పాల్గొన్నారు.

## 'జీఎస్టీ స్లాబ్'ల మారర్పు చారిత్రాత్మక నిర్ణయం: ఎన్.రాంచందర్ రావు

**దశ, హైదరాబాద్:** న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను (జీఎస్టీ) మండలి సమావేశంలో, దేశవ్యాప్తంగా సామాన్యులు, రైతులు, మధ్యతరగతి, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కలిగించేలా జీఎస్టీ స్లాబ్లను సులభతరం చేసి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు కొనియాడారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగేలా జీఎస్టీ ట్యాక్స్ తగ్గిస్తూ, జీఎస్టీ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. 12%, 28% పన్నుస్లాబ్ లను పూర్తిగా రద్దు చేసింది. 12% స్లాబ్ రద్దు చేయడంతో, ఆ పరిధిలో ఉన్న అనేక నిత్యావసర వస్తువులు ఇప్పుడు 5% స్లాబ్ లలోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులపై జీఎస్టీ శాతం జీరోకు తగ్గించబడింది.

# ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు



**మోతె, దశ:** మండల పరిధిలోని మామిళ్ళగూడెం ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోల రామనర్సయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం 9, 10 తరగతులకు ప్రత్యేక తరగతులు సాయంత్రం 4.20 నుండి 5.20 వరకు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడంలో మా ఉపాధ్యాయ బృందానికి సహకరించవలసిందిగా కోరారు.

# కార్మికులకు "ఈ-శ్రమ్ కార్డు"తో ఆర్థిక భరోసా



❖ సీపీఐ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి హరిసింగ్ నాయక్

**దశ, అబ్దుల్లాపూర్మెట్ :** కార్మికులకు 'ఈ-శ్రమ్ కార్డు'తో ఆర్థిక భరోసానిస్తుందని సీపీఐ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అన్నారు. బాటసింగారంలోని గడ్డిఅన్నారం మార్కెట్లో కార్మికులకు ఈ-శ్రమ్ కార్డుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిసింగ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. అసంఘటిత రంగ కార్మికులకు సామజిక భద్రత కొరకు ఈ-శ్రమ్ కార్డు పొందటం వల్ల ప్రమాదవ శాత్తు కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 2లక్షల బీమా వస్తుందన్నారు. ఈ-శ్రమ్ కార్డు వలన ఎన్నో ప్రయోజనాలున్నాయని అన్నారు. కార్మికులు ప్రమాదానికి గురైతే దవాఖాన ఖర్చులకు రూ.1లక్ష ఆర్థిక సహకారం లభిస్తుందన్నారు. ఈ-శ్రమ్ కార్డుపై అవగాహన పెంచుకుని ప్రతి కార్మికుడు ఈ ప్రయోజనాలను పొందాలన్నారు. గడ్డి అన్నారం మార్కెట్లో పని చేసే హమాలీలకు కనీస సౌకర్యాలు లేకపోవటం చాలా బాధాకరమన్నారు. ఇక్కడ పనిచేసే విశ్రాంతి గది, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు లేకపోవడం చాలా దారణమన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ ప్రమీల, సీపీఐ నాయకులు కేతారాజు నర్సింహ, దాసరి ప్రసాద్, దవుల రాములు, షరీఫ్, శంకర్ నాయక్, పోచయ్య, హమాలీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.